RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY

తెలుగు దిన పత్రిక...

మంగళవారం, మే 03 2025 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 232

## మధ్యాహ్న భోజన పథకంపై ఏపీ సర్కార్ కీలక నిర్ణయం

**అమరావతి:**ఏపీలో ప్రస్తుతం అమలవుతున్న మధ్యాహ్న భోజనం నాణ్యత పెంచేందుకు వీలుగా ప్రభుత్వం ఇవాళ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 41 వేల పాఠశాలలు, నాలుగు వేల సంక్షేమ హాస్టళ్లలో ఈ నెల 12వ తేదీ నుంచే దీన్ని అమలు చేయబోతోంది. దీంతో పాటు రైతులకు కూడా మేలు చేసే విధంగా మరో నిర్ణయం కూడా తీసుకుంది. దీంతో మధ్యాహ్న భోజన పథకం రూపురేఖలు మారనున్నాయి.పాఠశాల విద్యార్థులకు రుచికరమైన, పౌష్టికాహార భోజనం అందించేందుకు సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం అందించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఇవాళ వెల్లడించారు. జూన్ 12వ తేదీ నుంచి స్కూళ్లు, హాస్టళ్లకు కలిపి మూడున్నర లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా చేస్తామని తెలిపారు. దీంతో మధ్యాహ్న భోజన పథకం అమలులో నాణ్యత పెరకబోతోంది.మరోవైపు స్కూల్స్, హాస్టళ్లకు సరఫరా చేసే బియ్యం విషయంలో ప్రభుత్వం మరో నిర్ణయం కూడా తీసుకుంది. ఏ రైతు అయితే ఈ బియ్యం పండించారో, ఆయన చేతుల మీదుగానే పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్ కు బియ్యం పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. తద్వారా రైతులకి గౌరవం కల్పిస్తామన్నారు. దేశానికి వెన్నెముక రైతు అని, రైతు లేనిదే రాష్ట్రం లేదని, అటువంటి రైతాంగానికి అండగా నిలబడటం

# మహిళలకు కొత్త వరం
## ప్రకటించిన సీఎం రేవంత్

**హైదరాబాద్** :మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దటమే తమ ప్రభుత్వం లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ వెల్లడించారు.తెలంగాణ రాష్ట్రాన్ని పునర్నిర్మించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలి పారు. రాష్ట్రం వచ్చి పదేళ్లు అయినా ఆకాంక్షలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి.. ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు క్యూ ఆర్ కోడ్ తో కూడిన ప్రత్యేక కార్డులు అందజేయాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి వివరించారు.మహిళల కోసంతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల వేళ సీఎం రేవంత్ కీలక ప్రకటన చేసారు. జాతీయ జెండా ఆవిష్కరించారు.



ఆవిర్భావ వేడుకల్లో ముఖ్యఅతిథిగా జపాన్‌లోని కితాక్యూషూ సిటీ మేయర్ టేకుచి పాల్గొన్నారు. దశాబ్దాల పోరాటంతో తెలంగాణను సాధించు కున్నామని ఉద్ఘాటించారు. సకల జనుల ఆకాంక్షలు నెరవేరిన రోజు అని అభివర్ణించారు. తాము అధికారం చేపట్టే నాటికి వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉన్నాయని వెల్లడించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటి ంచారు. ఆడబిడ్డలకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తు న్నామని స్పష్టం చేశారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని గుర్తుచేశారు. ధాన్య ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్ వన్‌గా ఉందని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వంలో రైతు లకు ఉపయోగపడేలా భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని చెప్పారు. ధరణి కొందరికి

## తెలంగాణా ఆవిర్భావ దినోత్సవం
### : చంద్రబాబు ఆసక్తికర సందేశం



**హైదరాబాద్** :తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఇక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన సందర్భంగా రాష్ట్ర ప్రజలకు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణా ప్రజలకు మోదీ శుభాకాంక్షలుభారత ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ జాతీయ పురోగతికి లెక్కలేనంత కృషి చేసినందుకు ఈ రాష్ట్రం ప్రసిద్ధి చెందిందని అభివర్ణించారు. దశాబ్ద కాలంలో జీవన సౌలభ్యాన్ని పెంచడానికి ఎన్డీఏ ప్రభుత్వం చాలా చర్యలు చేపట్టిందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలు విజయం, శ్రేయస్సుతో ఆశీర్వదించబడాలని ప్రధాని మోదీ కోరుకున్నారు.మరోవైపు ఏపీ సీఎం చంద్రబాబు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆసక్తికర సందేశాన్ని ఇచ్చారు. తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు ఎక్స్ వేదికగా పెట్టిన పోస్టులో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు అంటూ పేర్కొన్నారు. తెలుగురాష్ట్రాలు వేరైనా తెలుగు ప్రజలు తెలుగు జాతి ఒక్కటేనని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

తెలుగువారు ఎక్కడున్నా సరే సమున్నతంగా ఎదగాలన్నదే ఆకాంక్షతెలుగువారు ఎక్కడున్నా సరే

## బీసీ కులగణన దేశానికి ఆదర్శంగా నిలిచింది



**సిద్దిపేట:** బీసీ కులగణన దేశానికి ఆదర్శంగా నిలిచిందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఇవాళ (జూన్2) తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సిద్దిపేటలోని క్రికెట్ స్టేడియంలో జాతీయ జెండాను మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆవిష్కరించారు. సిద్దిపేట పట్టణంలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడానికి చాలా కార్యక్రమాలు చేపట్టామని వివరించారు మంత్రి పొన్నం ప్రభాకర్.రైతులకు పెట్టుబడి సాయం పెంచామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని తెలిపారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయి పోటీలు నిర్వహించామని చెప్పుకొచ్చారు. సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక మున్సిపాలిటీ అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. డ్రగ్స్‌పై నిఘా ఏర్పాటు చేసి, నిర్మూలించామని చెప్పారు. ప్రజాపాలనే పరమావధిగా, జిల్లాను మరింతగా అన్నిరంగాల్లో అభివృద్ధి చేసుకుంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. విశ్వవేదికపై తెలంగాణను అగ్రగామిగా నిలబెడుతున్నాం: మంత్రి శ్రీధర్ బాబువిశ్వవేదికపై

# కేబినెట్ లోకి రాములమ్మ
## ఆ ఇద్దరు ఔట్ అయిదుగురితో ఢిల్లీ ఫైనల్ లిస్టు

**హైదరాబాద్** :తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు రంగం సిద్దమైంది. ఏడాది కాలంగా మంత్రివర్గ విస్తరణ పైన ఢిల్లీ వేదికగా అనేక తర్జన భర్జనలు జరిగాయి. ఇక ఆలస్యం చేయకుండా కేబినెట్ విస్తరణతో పాటుగా టీపీసీసీ కమిటీ నియామకాల పైన తుది నిర్ణయానికి వచ్చారు. సామాజిక సమీకరణాలకు ప్రాధాన్య త ఇస్తూ తుది రూపు ఇస్తున్నారు. ప్రస్తుత మంత్రివర్గంలో ఇద్దరి పైన వేటు ఖాయమని పార్టీ నేతల సమాచారం. కొత్తగా అయిదుగురు పేర్లు ఖరారు చేసారు. ఇక, విజయ శాంతికి మంత్రిగా అవకాశం ఖాయమని తెలుస్తోంది. ఢిల్లీ ఫైనల్ లిస్టు ఆసక్తి కరంగా మారుతోంది.కసరత్తు పూర్తితెలంగాణ మంత్రివర్గ విస్తరణ దాదాపు కొలిక్కి వచ్చింది. వచ్చే వారం మంత్రివర్గ విస్తరణతో పాటు.. పీసీసీ పదవుల భర్తీకి



సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం. ఏఐసీసీ ముఖ్య నేతలు తెలంగాణ మంత్రివర్గంలో ఐదుగురికి చోటు కల్పించడంపై నిర్ణయం తీసుకున్నారు. కుల గణన, బీసీ రిజర్వేషన్లకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ పార్టీ, అదే బాటలో మంత్రివర్గ విస్తరణలోనూ సామాజిక న్యాయాన్ని పాటించాలని నిర్ణయించినట్లు సమా చారం. ఐదు మంత్రి పదవుల్లో రెడ్డి సామాజిక వర్గానికి ఒకటి ఇవ్వాలని ఇప్పటికే నిర్ణయించగా, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు అవకాశం కల్పించాలనే నిర్ణ యానికి వచ్చారని తెలుస్తోంది. కాగా, ఓ సామాజిక వర్గానికి సంబంధించిన పదవిపై మాత్రం సందిగ్ధత నెలకోగా. .ఈ రోజు సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనున్నారు.ఓసీ కేటగిరీలో రెడ్డి సామాజిక వర్గం నుంచి ఇద్దరికి అవకాశం కల్పించే అంశంపైనా చర్చించినట్లు తెలిసింది. ఇక.. మంత్రివర్గంలో ఒకరిద్దరికి స్థానచలనం తప్పదనే చర్చ

## కవిత కు తేల్చి చెప్పిన హరీష్
## కేసీఆర్ ది ఇదే ఫైనల్ డెసిషన్



**హైదరాబాద్** :తెలంగాణలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. కవిత లేఖ.. తదనంతర పరిణామా లతో బీఆర్ఎస్ లో కలకలం మొదలైంది. కవిత పరోక్షంగా కేటీఆర్ ను టార్గెట్ చేస్తూ కేసీఆర్ కు తన మద్దతు ప్రకటిస్తున్నారు. కేటీఆర్ కు కాళేశ్వరం నోటీసులకు నిరసనగా ధర్నాకు కవిత నిర్ణ యించారు. ఇదే సమయంలో కవిత వరుసగా చేస్తున్న బీజేపీలో బీఆర్ఎస్ విలీనం పైన సీనియర్ నేత హరీష్ స్పందించారు. కేసీఆర్ నిర్ణయం ఏంటో తేల్చి చెప్పారు. హరీష్ వ్యాఖ్యలు ఇప్పుడు పార్టీలో వైరల్ అవుతున్నాయి.కీలక మలుపుఎమ్మెల్సీ కవిత వివాదం బీఆర్ఎస్ లో దుమారానికి కారణమైంది. కేసీఆర్ కు తనను దూరం చేస్తు న్నారంటూ కవిత సంచలన వ్యాఖ్యలు చేసారు. తన అన్న కేటీఆర్ ను టార్గెట్ చేస్తూ పలు వ్యాఖ్య లు చేయటం సంచలనంగా మారింది. కేసీఆర్ కు నోటీసులు ఇస్తే వర్కింగ్ ప్రెసిడెంట్ ట్విట్టర్ లో స్పందిస్తే సరి పోతుందా అని ప్రశ్నించారు. కొత్త పార్టీ ఆలోచన లేదని స్పష్టం చేసిన కవిత తన తండ్రిని.. ఉన్న పార్టీని కాపాడుకోవటం తన లక్ష్యమని తేల్చి చెప్పారు. తన సంస్థ జాగృతి బలో పేతం పైన ఫోకస్ చేసారు. కేటీఆర్ ను ఫిక్స్ చేసే విధంగా తన తండ్రికి కాళేశ్వరం కమీషన్ జారీ చేసిన నోటీసులకు నిరసనగా ఈ

# వరుస వివాదాల వేళ కేసీఆర్ సంచలన నిర్ణయం

**హైదరాబాద్** :తెలంగాణ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. కవిత వివాదంతో బీఆర్ఎస్ లో కలకలం కొనసాగుతోంది. అటు కాళేశ్వరం కమిషన్ విచారణకు రావాలంటూ కేసీఆర్, హరీష్ తో పాటుగా బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కు నోటీసులు జారీ చేసింది. కవిత తన దూకుడు కొనసాగిస్తూనే కేసీఆర్ కు కాళేశ్వరం నోటీసులకు నిరసనగా ధర్నాకు నిర్ణయించారు. ఇదే సమయంలో కవిత వ్యాఖ్యల పై ఎవరూ స్పందించవద్దని కేసీఆర్ ఆదేశించారు. ఈ వరుస వివాదాల వేళ కేసీఆర్ ఆసక్తి కర నిర్ణయం తీసుకున్నారు.కవిత వివాదంకవివ వివాదం మరింత ముదరకుండా కేసీఆర్ కీలక మంత్రాంగం నడిపారు. ఎవరూ కవిత వ్యాఖ్యల పైన స్పందించ వద్దని నిర్దేశించారు. కవిత తన అన్న కేటీఆర్ ను టార్గెట్ చేయటంతో ఆయన వ్యూహాత్మకంగా విదేశీ పర్యటనకు వెళ్లారు. కవిత కొత్త పార్టీలో చేరటం లేదని తేల్చి చెప్పారు. తన తండ్రిని.. ప్రస్తుత పార్టీని కాపాడుకోవటం తన లక్ష్యమని స్పష్టం చేసారు. అయితే, పార్టీ పైన వ్యాఖ్యలు చేయటంతో ఇప్పటి వరకు కవితకు కలిసేందుకు కేసీఆర్ అవకాశం ఇవ్వ లేదు. అదే సమయంలో నేరుగా ఎలాంటి సంప్రదింపులు చేయలేదు. హరీష్ ఈ రోజు



పార్టీ నేతల సమావేశంలో కవిత వ్యాఖ్యలను కౌంటర్ చేసారు. బీఆర్ఎస్ ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోదని.. కేసీఆర్ నాయకత్వంలోనే ఎన్నికలకు వెళ్లి విజయం సాధిస్తుందని తేల్చి చెప్పారు.

ఇక, మరో వైపు కాంగ్రెస్ నేతలు కేసీఆర్ ను టార్గెట్ చేయటానికి కాళేశ్వరం లో అవినీతి జరిగిందని ఆరోపణలు చేస్తున్నారు. అటు కాళేశ్వరం కమిషన్ కేసీఆర్ కు నోటీసులు జారీ చేసింది. ఈ నెల 5న కేసీఆర్ కమిషన్ ఎదుట హాజరు కావాల్సి ఉంది. కాగా, కేసీఆర్ హాజరు కావాల్సిన తేదీ మారిం ది. తాజాగా కేసీఆర్ విజ్ఞప్తి మేరకు విచారణ తేదీని ఈనెల 11కు మార్చారు. ఈ మేరకు కాళేశ్వరం అక్రమాలపై విచారణ జరుపుతున్న పీసీ ఘోష్ కమిషన్ ప్రకటన విడుదల చేసింది. జూన్?6న ఎమ్మెల్యే హరీశ్?రావు, జూన్?9న ఎంపీ ఈటల రాజేందర్?కు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొంది. ఈ ముగ్గురు కమిషన్?కార్యాలయంలో విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొంది. ప్రాజెక్టు, ఆనకట్టల నిర్మాణంపై అప్పటి ప్రభుత్వ పెద్దలను సైతం కమిషన్?విచారించనుంది.

సీఎంగా, కొంతకాలం ఇరిగేషన్ మంత్రిగా ఉన్న కేసీఆర్?, కొంతకాలం ఇరిగేషన్, ఆర్థిక మంత్రిగా ఉన్న హరీశ్?రావు, కొంతకాలం ఆర్థిక మంత్రిగా ఈటల రాజేందర్ పని చేశారు. ఎంపీ ఈటల రాజేందర్?అనంతరం పరిణామాల దృష్ట్యా బీజేపీలో చేరిన కూడా కమిషన్?విచారణకు పిలిచింది. సహజ న్యాయసూత్రం ప్రకారం ముగ్గురి వాదనలను వినాలని కమిషన్?నిర్ణయించింది. ముగ్గురి వాగ్మూలాలను పీసీ ఘోష్ కమిషన్ రికార్డ్ చేసుకోనుంది. అయితే, కేసీఆర్ విచారణకు హాజరు అవు తారా లేదా అనే డైలమా వేళ కేసీఆర్ 11న

# దేశంలోనే సుసంపన్నరాష్ట్రంగా తెలంగాణ
## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో :** తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే సుసంపన్నంగా నిలిపేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు. అలాగే జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ కుల మతాలకతీతంగా విద్యార్థులకు విద్యను అందిస్తున్నామని చెప్పారు.రెవెన్యూ శాఖ పటిష్టతకు చర్యలురెవెన్యూ శాఖను పటిష్టం చేసేందుకు చర్యలు చేపట్టామని, ఇందులో భాగంగా ప్రతి గ్రామానికి పరిపాలన అధికారిని నియమిస్తున్నామని భట్టి తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. మన ఆడబిడ్డల ప్రయాణ ఖర్చులు ఆలోచించి వారి ప్రయాణ ఖర్చులు



ఉచితం చేశామని గుర్తు చేశారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల విద్యుత్ వినియోగిస్తున్న వారికి ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, నిరాశ్రయులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు కేటాయించిందన్నారు. రైతులకు రుణ మాఫీ చేసి రైతులు తిరిగి రుణ మాఫీ పొందడానికి మార్గం సుగమం చేశామన్నారు. ప్రస్తుత యాసంగికి బోనస్ చెల్లించనున్నామని చెప్పారు.

మద్దులపల్లిలో రూ.20 కోట్లతో మార్కెట్ యార్డ్మద్దులపల్లిలో 20 కోట్ల రూపాయలు ఖర్చు చేసి మార్కెట్ యార్డ్ నిర్మించుకుంటున్నామన్నారు. ఇందిరా మహిళ శక్తి కింద మహిళా మార్ట్, మహిళ క్యాంటీన్ లు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్వయం సహాయక సభ్యులతో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు ఏర్పాటు చేశామని చెప్పారు. గురుకులాల్లో చదివే విద్యార్థుల కు 40 శాతం డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. వంద ఎంబీబీఎస్ సీట్ల సామర్థ్యం కలిగిన మెడికల్ కాలేజీలను రూ.130 కోట్లతో నిర్మించామన్నారు. రూ.20 కోట్ల నిధులతో రోడ్డు ప్రమాద

## ప్రజల వద్దకే రెవెన్యూ సేవలు
### రేపటి నుంచి అన్ని మండలాల్లో సదస్సులు
### : మంత్రి పొంగులేటి



**హైదరాబాద్ :** తెలంగాణలో గత ప్రభుత్వం స్వార్థం కోసం రెవెన్యూ వ్యవస్థను దుర్వినియోగపరచిన విధానాన్ని, జరిగిన తప్పులను సరిచేసి మొత్తం వ్యవస్థను ప్రక్షాళన చేసి భూ పరిపాలనను ప్రజల వద్దకే తీసుకువెళ్తున్నామని రెవెన్యూ. హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం రెవెన్యూ సదస్సులపై సోమవారం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కోరిన విధంగా రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా భూభారతి చట్టాన్ని అమలులోకి తీసుకు వచ్చినట్లు చెప్పారు. జూన్ 3వ తేదీ నుంచి 20 వరకు రాష్ట్ర వ్యాప్తంగా భూ భారతి చట్టంలో భాగంగా మిగిలిన అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్నీ రెవెన్యూ గ్రామాలకు తహశీల్దార్ తో కూడిన బృందం వెళ్తుందన్నారు. ప్రజల వద్దకే రెవెన్యూ అనే నినాదంతో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కరిస్తుందన్నారు.ఆనాటి ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో..ఆనాటి ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వల్ల రైతులు వారి ప్రమేయం లేకుండానే భూ సమస్యల్లో

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జాతీయ జెండా ఎగరవేసిన జిల్లా అధ్యక్షురాలు ఎం పద్మాదేవేందర్ రెడ్డి



**మెదక్ జూన్ 2 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం జిల్లా కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ లు మల్లికార్జున గౌడ్, బట్టి. జగపతి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు , నాయకులతో కలిసి పార్టీ కార్యాలయ ఆవరణంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్,తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,అక్కడే జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం పార్టీ జెండాను కూడా ఎగరవేశారు,జై తెలంగాణ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ 14 ఏళ్ల అలుపెరగని పోరాటం, ఉద్యమ రథసారథి కేసీఆర్ సారథ్యంలో సాధించుకున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని అన్నారు.అమరుల త్యాగాలు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థుల పోరాటాలు, సబ్బండ వర్గాల సమష్టి కృషితోనే ఆరు దశాబ్దాల కల సాకారమైందనిగుర్తు చేశారు.కొట్లాడి సాధించుకున్న తెలంగాణ తొలి పదేళ్ల ప్రస్థానం యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచింది. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు చేసిన ప్రతి ఆలోచన అనేక రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర ప్రభుత్వానికి కూడా దిక్సూచిగా నిలిచింది" అని పేర్కొన్నారు. తెలంగాణ గడ్డపై పురుడు పోసుకున్న రైతుబంధు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి పథకాలు దేశానికే దారిచూపే దీపస్తంభాల్లా నిలవడం ప్రతి తెలంగాణ బిడ్డకూ గర్వకారణమని ఆమె స్పష్టం చేశారు.అతి పిన్న వయస్సున్న రాష్ట్రం దేశంలో అద్భుతాలు సాధించి మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని, దీనంతటికీ కేసీఆర్ సుపరిపాలనే కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్లు ఆరేళ్ల.మల్లికార్జున్ గౌడ్, బట్టి జగపతి, హవెలిఘనపూర్ మాజీ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి, మెదక్ పట్టణ కన్వీనర్ మామిళ్ళ. ఆంజనేయులు, కొకన్వీనర్లు కృష్ణ గౌడ్,లింగారెడ్డి, జుబేర్ అహ్మద్, మెదక్, హవెలిఘనపూర్ శంకరంపేట్ ఆర్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజాగౌడ్ సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి, పట్లోరి. రాజు,మాజీ కౌన్సిలర్లు విశ్వం జయరాజ్,ఆర్ కె. శ్రీనివాస్, చంద్రకళ, మాయ మల్లేశం, రబ్బి.దివాకర్, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ లు బాల గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి మరియు మెదక్ నియోజకవర్గంలోని మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు, పట్టణ,మండలాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఎగరవేసిన మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్






**చేగుంట జూన్ 2 మెదక్ టుడే న్యూస్** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేగుంట మండల కేంద్రంలోని గాంధీ చవరస్త వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేశారు, పటాకులు కాలుస్తూ ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు యాదగిరి లు మాట్లాడుతూ ఎంతోమంది అమరవీరుల త్యాగఫలము, 14 సంవత్సరాల సుదీర్ఘ పోరాటమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అని, వచ్చిన తెలంగాణను కెసిఆర్ 10 సంవత్సరాల పాలనలో ఎన్నో రకాలుగా అభివృద్ధి చేయడం జరిగిందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతు బీమా రైతు బంధు వంటి పథకాలు తీసుకువచ్చి ఎంతో మేలు చేసిన ఘనత కేసిఆర్ ది అని వారన్నారు, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు హామీలలో ఇంకా అమలుపరచలేదని,రాష్ట్రాన్ని అభివృద్ధి పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, వారన్నారు ఈ కార్యక్రమంలో చేగుంట పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు యాదగిరి, దశరథ, నరేష్, గోపి, ఎల్లం, షాదుల్లా, నర్సింలు, మురాడి లక్ష్మణ్, స్వామి, తదితరులు పాల్గొన్నారు

# పటిష్ట ప్రణాళిక నడుమ భూభారతి

### రెవెన్యూ సదస్సులు నిర్వహణ ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఉచితంగా దరఖాస్తులుభూభారతి రెవెన్యూ సదస్సులకు హెల్ప్ డెస్క్ ద్వారా ఉత్తమ సేవలు మెదక్ జిల్లా వ్యాప్తంగా 21 మండలాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహణ మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జూన్ 2 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** రేపటినుండి రెవెన్యూ సదస్సులు నిర్వహణపై ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లాలో చిల్పి చేడ్ మండలాన్ని పైలెట్ మండల్ కింద ఎంపిక చేసుకుని 67 గ్రామాల్లో తాసిల్దార్ డిప్యూటీ తాసిల్దార్ స్థాయిలో రెండు బృందాలు ఏర్పాటు చేసుకుని రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. మొత్తం 1045 దరఖాస్తులు వచ్చాయని కేటగిరి వారిగా విభజించుకోవడం జరిగిందని తెలిపారు. డెస్క్ వెరిఫికేషన్ కూడా పూర్తయిందని అన్నారు. సాదా బైనామా, పి ఓ టి, మిస్సింగ్ సర్వే నెంబర్, ఎక్స్ టెంట్ సంబంధించిన అంశాలలో 250 అప్లికేషన్స్ డిస్పోజ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు జిల్లా వ్యాప్తంగా రేపటినుండి 20వ తేదీ వరకు నిర్వహించే భూభారతి రెవెన్యూ సదస్సులపై ఎక్కడైతే రెవెన్యూ సదస్సు నిర్వహిస్తారు ముందుగానే ప్రజలందరికీ తెలిసే విధంగా టమకా వేయించి ప్రచార నిర్వహిస్తున్నామన్నారు. ముందుగానే దరఖాస్తులు ప్రజలకు అందజేస్తున్నామని, దరఖాస్తులకు ఎటువంటి రుసుము లేకుండా పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామన్నారు, రెవెన్యూ సదస్సులు నిర్వహించేటప్పుడు ఎమ్మార్వో ,డిటి డేటా ఎంట్రీ ఆపరేటర్ సీనియర్ జూనియర్ అసిస్టెంట్ స్థాయి అధికారులు బృందంగా ఏర్పడి రెవెన్యూ సదస్సు నిర్వహిస్తారన్నారు సమస్యల పరిష్కర నిమిత్తం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు ప్రజలందరికీ హెల్ప్ డెస్క్ ద్వారా ఉత్తమ సేవలు అందుతాయని దరఖాస్తు ఫారం నింపడం రాకపోయినా ఫామ్ నింపి ఇచ్చేలాగా ఏర్పాటు చేశామన్నారు, 20వ తేదీ నుండి ఆగస్టు 15 వరకు భూభారతి భూ సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలని ప్రభుత్వ ఆదేశాలు కలవని చెప్పారు భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణపై ఆర్డిఓ స్థాయిలో పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చామని తెలిపారు. పెద్ద రెవిన్యూ గ్రామం అయితే రెవిన్యూ సదస్సుల పై రెండు బృందాల ద్వారా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

కొత్త భూభారతి చట్టంలో నోటీసులు ఇచ్చి పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేసి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. రైతులు,భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకుని భూ సమస్యలను పరిష్కారం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

# వడియారంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు



### జెండా ఆవిష్కరణ చేసిన గీతా కార్మికుడు వెంకట గౌడ్

**చేగుంట జూన్ 2 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలం వడియారం గ్రామంలో నేడు తెలంగాణ అవిరోవ దినోత్సవం సందర్భంగా గాంధీ చౌరస్తా దగ్గర జెండాను ఆవిష్కరణ చేసిన వెంకట గౌడ్ తను మాట్లాడుతూ భారత దేశానికి స్వతంత్రం 1947లో వచ్చిన తెలంగాణ రాష్ట్రానికి ఆ రోజు రాలేదు. స్వాతంత్రం ఇవ్వక నైజాం వారు పరిపాలించి 1948 సెప్టెంబర్ 17న రోజున ఇచ్చినారు. అప్పటినుండి ఆంధ్ర పాలకుల పెత్తనంలో మన తెలంగాణ రాష్ట్రం ఎన్నో విధాలుగా నష్టపోయింది.సుమారు 20 సంవత్సరాలు ఎందరో త్యాగమూర్తులు ఫలితం వలన ఎందరో త్యాగధనుల ప్రాణాల వలన, ఇందుకు ఉస్మానియా విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనలో పాల్గొని ప్రాణ త్యాగాలు చేసినప్పుడు అప్పుడు కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి సోనియా గాంధీ ఆధ్వర్యంలో తెలంగాణ ఇచ్చినారు. కాబట్టి అప్పటి నాయకుడు చంద్రశేఖర రావు దానిని వినియోగించుకొని తెలంగాణ అంతట వెళ్లేటట్లు చేసినాడు. జూన్ రెండవ తారీఖున ఇచ్చినారు కాబట్టి ఈరోజు ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్నాము అన్నారు.ఈ కార్యక్రమంలో వెంకట గౌడ్ తో పాటు మర్కుల నాగరాజు, దత్త గారి శ్రీనివాస్, గడ్డమీద నారాయణ, సిద్ధిరాములు, జెట్టి బాలయ్య, శివరాములు,ఏసుదాసు గుని నర్సింలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన

### దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి



**చేగుంట జూన్ 2 మెదక్ టుడే న్యూస్** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు చేగుంట మండలం స్థానిక గాంధీ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు. ప్రతినిధులు.కలిసి లిజాతీయ పతాకాన్న ఆవిష్కరించిన లిదుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి లిఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా దుబ్బాక నియోజక వర్గ ప్రాంత ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు.అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా సుదీర్ఘకాలం కొట్లాడి స్వరాష్ట్రం సాధించుకున్నామని శ్రీనివాస్ రెడ్డి గుర్తు చేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవించి, తెలంగాణ రాష్ట్ర కలను నెరవేర్చిన సోనియాగాంధీ కి కృతజ్ఞతలు తెలిపారు.. అమరుల ఆశయాలు, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాపాలన కొనసాగిస్తున్నామన్నారు.సుమారు 21 వేలకోట్లపైగా రుణమాఫీ చేశామని, సన్నవడ్లకు ?500 బోనస్ ఇచ్చి రైతున్నకు అండగా నిలిచామని తెలిపారు.60 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. ఓ వైపు ఉద్యోగాల భర్తీ, మరోవైపు రాజీవ్ యువ వికాసం స్కీమ్ ద్వారా స్వయం ఉపాధికి బాటలు వేస్తూ యువత కలలను సాకారం చేసేందుకు ప్రయత్నిస్తున్నా మన్నారు.మహిళా సంఘాలకు రుణాలు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, స్వయం ఉపాధి శిక్షణ, అవకాశాల కల్పన ద్వారా మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా అడుగులు వేయిస్తున్నామన్నారు.ఇందిరమ్మ ఇండ్ల స్కీమ్ ద్వారా పేద కుటుంబాల సొంతింటి కలకు పునాదులు వేశామని గుర్తు చేశారు.సన్నబియ్యం పంపిణీ చేసి,దేశానికి ఆదర్శంగా నిలిచామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ స్కీమ్‌లతో పేద కుటుంబాలకు ఆర్థిక చేయూతను అందిస్తున్నామన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ప్రభుత్వ ఆరోగ్య, విద్యా సంస్థల బలోపేతం ద్వారా ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందిస్తున్నామన్నారు.ఆర్థిక సమస్యలను అధిగమిస్తూ, అన్ని రంగాల ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకెళ్తున్న ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ప్రజలకు శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు,యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీపీలు,మాజీ ఎంపీటీసీలు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్. వైస్ చైర్మన్ పిఎసిఎస్ చైర్మన్ వైస్ చైర్మన్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంతాన నాగదేవత 11వ వార్షికోత్సవంలో పాల్గొన్న అయిత పరంజ్యోతి.





**చేగుంట జూన్ 2 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండల కేంద్రంలో గల సంతాన నాగ దేవ త 11వ వార్షికోత్సవంలో పాల్గొన్న అయిత పరంజ్యోతి మాట్లాడుతూ

సుమారు 100 సంవత్సరాల క్రితం చేగుంట గ్రామంలో గ్రామపంచాయతీ వెనుక వ్యవసాయ భూమిలో వ్యవసాయ నీటి కోసం భావిని తవ్వుతుండగా అందులో నుండి నాగదేవత విగ్రహాలు ఉద్భవించినవి. అప్పటినుండి ఆ వంశస్థులు ఆ నాగదేవతను పూజిస్తున్నారు .గ్రామంలోని ప్రజ లకు వివాహం కాని వారు, సంతానం కలగని వారు, ఈ సంతాన నాగ దేవతకు భక్తిశ్రద్ధలతో అభిషేకం చేసి పూజించినచో ఆ దేవత అనుగ్రహం పొంది వివాహం మరియు సంతాన భాగ్యం పొందు తారు.వివిధ బాధలను నుండి విముక్తి పొందుతారు అని అన్నారు ఈ కార్యక్రమంలో పరంజ్యోతి తో పాటు మ్యాకల రవి, మ్యాకల చక్రపాణి మ్యాకల నాగరాజు,మ్యాకల శ్రీను, రంగమ్మ గారి గోపాల్ రెడ్డి, బాసం రాజు,టైలర్ యూనియన్ ప్రెసిడెంట్ శ్రీశైలం శ్రీనివాస్, గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సాయం చేసిన లీల గ్రూప్ చైర్మన్ మోహన్ నాయక్



**మెదక్ రూలర్ జూన్ 2 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** మెదక్ మండలం శివాయి పల్లి గ్రామానికి చెందిన రమేష్ అనే యువకుడు అప్పుల బాధను తట్టుకోలేక మనోవేదనకు గురై మరణించారు వారి కుటుంబ కటిక పేదరిక పరిస్థితిని గమనించి ఈ సమాచారాన్ని లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ కి తెలియజేయగా ఈరోజు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 /రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఆ తల్లి మాట్లాడుతూ ఇంటికి ఉన్న పెద్ద దిక్కే లేదని ఆ తల్లి ఏడుపుకు అవధులు లేవు మీరు చేసిన ఈ సహాయం మా కుటుంబానికి ఎంతగానో మెలవుతుందని ఆ దేవుడు మీకు చల్లగా చూడాలని కోరారు గ్రామస్తులు మోహన్ నాయక్ సహాయంను చూసి మా ఊరికి వచ్చి ఇలా సహాయం అందించిన వ్యక్తిని మొదటిసారిగా మిమ్మల్ని చూస్తున్నాము ఈ కుటుంబాల ఆశీస్సులు మీకు ఎల్లప్పుడూ ఉంటాయి ఇలాంటి పేద వాళ్లకు మీరు అందించే దైవసహాయం ఎన్నటికీ మర్చిపోలేనిదని హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసా వెంకటి మహేందర్ వైస్ ప్రెసిడెంట్ సుధాకర్ గౌడ్ సారా శ్రీను కొత్తపల్లి మధుగారు చాకలి శ్రీను బండారి బాలేష్ బండారి పవన్ మంగలి భాస్కర్ కొత్తపల్లి మనోహర్ గ్రామస్తులు లీలా గ్రూప్ సభ్యులు బాలకృష్ణ గారు సురేష్ తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ షాక్ వ్యక్తి మృతి.



**పాపన్నపేట,జూన్,2,మెదక్ టుడే న్యూస్:** విద్యుత్ షాక్ తో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధి పొడ్చన్ పల్లి తండాలో ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు...తండాకు చెందిన ధరావత్ మోహన్(44) ఇటీవల ఇంటి పరిసరాల్లో నిర్మించిన బాత్ రూం గోడలు క్యూరింగ్ కోసం నీటిని పట్టేందుకు ఆదివారం సాయంత్రం ఇంటి వద్ద ఉన్న సంపులో నీటిని మోటారు ద్వారా డ్రమ్ములలో నీటిని పడుతుండగా విద్యుత్ షాక్ కు గురై మృతి చెందాడు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.పంచనామా నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.


# చికిత్స పొందుతూ యువకుడు మృతి



**పాపన్నపేట,జూన్,2,మెదక్ టుడే న్యూస్** చికిత్స పొందుతూ ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పొమ్లాతండాలో సోమవారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు...తండాకు చెందిన లునావత్ సురేష్(28) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.గత నెల 28న మధ్యాహ్నం ఇంట్లో నుండి పాపన్నపేటకు బయలు దేరాడు.నార్సింగి వద్ద పాపన్నపేటకు వెళ్లడానికి నార్సింగి గ్రామానికి చెందిన నీలగిరి దుర్గయ్య ద్విచక్ర వాహనంపై ఎక్కాడు.పాపన్నపేటకు వస్తుండగా శివారులోకి రాగానే దుర్గయ్య తన ముందు వెళ్తున్న టీవీఎస్ ఎక్సెల్ ను వేగంగా ఢీకొట్టడంతో వాహనం వెనక కూర్చున్న సురేష్ కింద పడి తీవ్ర గాయాలయ్యాయి.వాహనం నడుపుతున్న దుర్గయ్యతో పాటు మరో వాహనంపై ఉన్న మొగులయ్యకు సైతం గాయాలు కాగా స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం అంబులెన్సులో మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.అక్కడి నుండి సురేష్ ను మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి అక్కడి నుండి గాంధీకి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు.మృతుడి తల్లి మారోణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

# పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు

**పేద ప్రజలందరికీ గూడు, నీడ కల్పించడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం... పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేసిన ఎమ్మెల్యే నాగరాజు గారు...ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలి..ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు గారు...**






**వరంగల్ జిల్లా...** వర్ధన్నపేట టౌన్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు వర్ధన్నపేట మండల, టౌన్ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గౌరవ వరంగల్ జిల్లా కలెక్టర్ శ్రీమతి సత్య శారద దేవి గారితో కలిసి పంపిణీ చేసిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ:-... పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు అని తాము ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. నిర్ణీత సమయం, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం ఇల్లు నిర్మించుకొని సహాయం పొందాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసే సమయంలో ఏదో ఒక సారి మీ ఇంటికి వస్తానని, ఒక తోబుట్టువు వలె అండగా ఉంటానని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని, 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం చేసుకోవాలని స్పష్టం చేశారు. 4 దశలో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయలు, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని తెలిపారు. రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రాష్ట్రాన్ని అభివృద్ధిలో తీసుకెళ్తున్నారని, గత ప్రభుత్వం పెట్టిన ఒక్క పథకాన్ని కూడా రద్దు చేయకుండా వాటిని కొనసాగిస్తూ.. నూతన పథకాలను అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కు సిలిండర్, 10 లక్షల ఆరోగ్య శ్రీ, నూతన రేషన్ కార్డులు, సన్నం బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. గురుకులాల్లో ఒకే రకమైన భోజనం అందించాలని కామన్ డైట్ ప్రోగ్రాం అమలు చేస్తున్నామని.. గురుకులాల్లో డైట్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచడం జరిగిందని తెలిపారు. గత పది సంవత్సరాలుగా వర్ధన్నపేట నియోజకవర్గంలోని ప్రజలు ఎంతగానో ఇండ్ల కోసం ఎదురు చూశారని.. కానీ ప్రజాప్రభుత్వం వచ్చిన 15 నెలల్లోనే ఇండ్ల పత్రాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఇండ్ల మంజూరు పత్రాలను అందుకుంటున్న ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలియచేశారూ....అలాగే మీకు ఏ సమస్య ఉన్న నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య తెలియజేసే త్వరితగతన మీ సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తాను అన్నారు...ఈ కార్యక్రమంలో వరంగల్ జెడ్పీ సీఈఓ, డిసివో, హౌసింగ్ పీడీ, ఎమ్మార్వో ఎంపీడీవో వివిధ శాఖల అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు....

## రేపు అనగా 03-06-2025 మంగళవారం రోజున గౌరవ వర్ధన్నపేట శాసనసభ్యులునాగరాజు గారి పర్యటన వివరాలు:-

**వర్ధన్నపేట** ఉదయం 09:00 గం.లకు ఐనవోలు మండల పరిధిలోని పున్నేల్ గ్రామ పంచాయతీ కార్యాలయం నందు భూ- భారతి చట్టం పై నిర్వహించే సదస్సులో పాల్గొంటారు..ఉదయం 09:30 గం.లకు ఐనవోలు నందు ఐనవోలు మండల పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొంటారు...మధ్యాహ్నం 02:30 గం.లకు ఎర్రగట్టుగుట్ట %ఖూచీ% గార్డెన్స్ నందు హసన్పర్తి మండల పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొంటారు...కావున పై కార్యక్రమాలలో ఆయా మండల, డివిజన్ల, గ్రామాల పరిధిలోని ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, మండల, డివిజన్, గ్రామ, వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొనవలసిందిగా కోరుతున్నాము..ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు హాజరు కాగలరు..
వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారి క్యాంప్ కార్యాలయం.....

## పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారిని ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే నాగరాజు గారు.




**వర్ధన్నపేట** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్న రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణాల లపౌర సంబంధాల శాఖ ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారికి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్

# రేషన్ పై ఏపీ పద్ధతిని ఫాలో అవ్వండి రేవంత్



**అమరావతి:**సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా.. వాటి ప్రయోజనాన్ని వారికి అందేలా చూడటం ప్రభుత్వాల బాధ్యత. అందుకు భిన్నంగా వందలాది కోట్ల రూపాయిలు ఖర్చు చేసినా.. సంక్షేమ పథకాల లబ్ధిదారులకు ఆ ప్రయోజనం అం దని పరిస్థితి ఉంటే.. దాని కారణంగా ప్రభుత్వానికి ఎలాంటి మైలేజ్ ఉండదు. అంతేకాదు.. సామాజిక పరిస్థితుల్లోనూ మార్పు రాదు. ఇంతకూ ఏ విషయంలో అంటారా? అక్కడికే వస్తున్నాం. రేషన్ షాపుల ద్వారా అందించే రేషన్ బియ్యం విషయానికి వస్తే.. దశాబ్దాలుగా ఈ బియ్యాన్ని సరఫరా చేస్తున్నా.. ఇప్పటికి సామాజిక పరిస్థితుల్లో మార్పు రాలేదన్నట్లుగా రేషన్ బియ్యం కోసం దరఖాస్తు చేసుకునే వారే కనిపిస్తారు.
ఇంతా చేసి ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యాన్ని ఎంత మంది తమ సొంత అవసరాల కోసం వినియోగిస్తున్నారన్నది చూస్తే.. ప్రతి పది మందిలో ముగ్గురు.. నలుగురు మినహాయించి మిగిలిన వారంతా వారంతా తక్కువ ధరలకు హొటళ్లకు.. వ్యాపారులకు అమ్మేస్తున్న పరిస్థితి. దీనికికారణం ప్రభుత్వం ఇస్తున్న రేషన్ బియ్యంలో నాణ్యత లేకపోవటమే. అదే సమయంలో రేషన్ బియ్యం కంటే మెరుగైన బియ్యాన్ని తెలుగు రాష్ట్రాల ప్రజలు వాడుతున్నారు. ఈ కారణంగానే రేషన్ బియ్యాన్ని పెద్ద ఎత్తున అక్రమ మార్గంలో విదేశాలకు ఎగుమతి చేస్తున్న ఘటనలు ఇటీవల కాలంలో చూస్తున్నదే.ఈ రేషన్ మాఫియాకు చెక్ పెట్టేందుకు వీలుగా ఏపీ ప్రభుత్వం వినూత్న విధానానికి తెర తీయాలని భావిస్తోంది. రేషన్ బియ్యం వద్దనుకునే లబ్ధిదారులకు.. వారి ఖాతాల్లోనే నేరుగా డబ్బులు వేసే కార్యక్రమాన్ని చేపట్టాలని భావిస్తున్నారు. ఇందుకు తగ్గట్లు ప్లానింగ్ జరుగుతోంది. అయితే.. ఇది వాస్తవ రూపంలోకి రావటానికి కొంత సమయం పట్టొచ్చు. ఒకవేళ ఇదే వాస్తవ రూపం దాలిస్తే మాత్రం.. రేషన్ మాఫియాను సమూలంగా నాశనం చేసే వీలుందని చెప్పాలి. అంతేకాదు.. బియ్యం నాణ్యత అంశం మీద కూడా ప్రభుత్వం మరింత ఫోకస్ పెట్టే వీలుంది.ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం రేషన్ బియ్యానికి బదులుగా సన్న బియ్యాన్ని సరఫరా చేస్తున్నారు. గత నెలలో మొదలైన సన్న బియ్యం పంపిణీ సానుకూల ఫలితాల్ని ఇస్తున్నట్లుగా చెబుతున్నారు. రేషన్ లో గతంలో ఇచ్చే బియ్యం కంటే సన్న బియ్యాన్ని తీసుకోవటానికి ఆసక్తి చూపుతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు చెబుతున్నారు. అయితే.. సన్న బియ్యంలో ఇప్పుడు అందిస్తున్న క్వాలిటీని కంటిన్యూ చేయటం అతి పెద్ద సవాలుగా భావిస్తున్నారు.ఇలాంటి వేళ.. ఏపీ ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు.. రేషన్ బియ్యానికి ప్రత్యామ్నాయంగా డబ్బులు ఇచ్చే అంశం మీద తెలంగాణ ప్రభుత్వం ఫోకస్ చేస్తే ప్రయోజనం ఉంటుందన్న మాట వినిపిస్తోంది. అదే జరిగితే.. లబ్ధిదారులకు మేలు జరగటంతో పాటు.. తమకు వచ్చే బియ్యాన్ని పదికి.. పాతిక్కు అమ్మేందుకు బదు లుగా.. ప్రభుత్వంఇచ్చే నగదుతో తమకు నచ్చిన బియ్యాన్ని కొను గోలు చేస్తారని చెప్పాలి. మరి.. ఏపీ ఆలోచిస్తున్న అంశాన్ని రేవంత్ ప్రభుత్వం కూడా వీలుందని చెప్పక తప్పదు.

## ఘోర అగ్నిప్రమాదం.. 12 మంది మృతి, 3 గాయాలు క్రిమినల్ గ్యాంగ్‌ల పనేనా



**మెక్సికో:**మెక్సికోలోని గువానాజువాటో రాష్ట్రంలోని శాన్ హెూసే ఇతుర్బే పట్టణంలో ఆదివారం (జూన్ 1, 2025) ఒక డ్రలిలిగ్ రిహాబిలిటేషన్ సెంటర్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 12 మంది మరణించగా, ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానిక అధికారులు అగ్నిప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని వారు హెచ్చరి ంచారు.అగ్నిప్రమాద కారణాలపై దర్యాప్తుఅగ్ని ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు మున్సిపాలిటీ వెల్లడించింది. ఒక ప్రకటనలో, “మాదకద్రవ్యాల వ్యసనం నుంచి బయటప డటానికి ప్రయత్నిస్తూ మరణించిన వారి కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము” అని పేర్కొంది.మృతుల అంత్యక్రియల ఖర్చులను చెల్లించడానికి ప్రభుత్వం సహాయం అందిస్తామని మున్సిపాలటీ అధికారులు హామీ అందించారు. మెక్సికన్ మీడియా సంస్థలు ఆదివారం వెల్లడించిన దాని ప్రకారం.. అగ్నిప్రమాదంలో మరణించిన బాధితులను రిహాబిలిటేషన్ సెంటర్ లోపల పెట్టి తాళం వేసి ఉంచినట్లు తెలిసింది. గత ఫిబ్రవరిలో కూడా మెక్సికో సిటీలోని ఒక పునరావాస కేంద్రంలో జరిగిన అగ్నిప్రమాదంలో ఐదుగురు మరణించారు.క్రిమినల్ గ్యాంగ్‌ల పనేనా?ప్రస్తుతం అగ్నిప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతున్నప్పటికీ, ఇది క్రిమినల్ గ్యాంగ్‌ల కార్యకలాపాలతో సంబంధం కలిగి ఉండవచ్చనే అనుమానాలు బలపడుతున్నాయి. ఈ ప్రాంతంలో క్రియాశీలంగా ఉన్న డ్రలిలిగ్ కార్టెల్‌లు (మాదకద్వ్యాల ముఠాలు) గతంలో కూడా ఇలాంటి క్లినిక్‌లను లక్ష్యంగా చేసుకుని, రోగులను బలవంతంగా తమ సమూహంలోకి చేర్చుకోవడానికి ప్రయత్నించాయి.
వరుస దాడులు..కార్టెల్‌ల అకృత్యాలు!ఈ విషాద సంఘటనకు గల కారణాలను తెలుసుకోవడానికి నిపుణులు ఆధారాలను సేకరిస్తున్నారని, సాక్షులను విచారిస్తున్నారని ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఇది డ్రలిలిగ్ రిహాబిలిటేషన్ సెంటర్‌పై దాడి జరగడం మొదటిసారి కాదు. గత ఏప్రిల్‌లో, సినలోవాలోని ఇలాంటి ఒక కేంద్రంపై సాయుధులు దాడి చేయగా, తొమ్మిది మంది మరణించారు. తమతో చేరడానికి నిరాకరించే రోగులను కార్టెల్‌లు తరచుగా చంపేస్తాయని అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనలు మెక్సికోలో డ్రలిలిగ్ కార్టెల్‌ల హింసాత్మక కార్యకలాపాలను మరోసారి వెలుగులోకి తెచ్చాయి.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



**పాపన్నపేట,జూన్,2,మెదక్ టుడే న్యూస్:** పాపన్న పేట మండల వ్యాప్తంగా సోమవారం రాష్ట్ర అవతరణ దినోత్సవం అట్టహసంగా నిర్వహించారు.పాపన్నపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద డిఎల్ పీవో సురేష్ బాబు,తహసీల్దార్ కార్యాలయం వద్ద సతీష్ కుమార్,మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ విష్ణువర్ధన్,వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఏవో నాగమధూరి, ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయ ఈవో కార్యాలయం వద్ద సిబ్బంది,పాపన్నపేటలో భాజపా నాయకులు బికొండ రాములు,కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు టప్ప రాములు మూడు రంగుల జెండా ఆవిష్కరించారు.జాతీయ గీతాలాపన చేశారు.ఈసందర్భంగా కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంత్,పాపన్నపేట మాజీ ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుమ్మరి విట్టల్,నాయకులు నరేందర్ గౌడ్, ప్రసాద్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన ఎన్నికల హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి..



**పాపన్నపేట,జూన్,2, మెదక్ టుడే న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని టీజీ సిపిఎస్ ఈయు రాష్ట్ర ఉపాధ్యక్షులు మంగ నరసింహులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన పాపన్నపేటలో మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మూడు నెలల్లో మొత్తం డి ఏ లు విడుదల చేస్తామని, హెల్త్ కార్డులు ఇస్తామని, పిఆర్సి ప్రకటిస్తామని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తామని హామీలు ఇచ్చిన విషయాన్ని వారు గుర్తు చేశారు, డి ఎ లా విషయానికొస్తే ఇప్పటికే ఐదు డిఏలు రావాల్సి ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు, అలాగే పెండింగ్ బిల్లులు సైతం క్లియర్ చేయాల్సిం దిగా ఆయన కోరారు, ప్రభుత్వం స్పందించక పోతే, న్యాయపరంగా తమకు రావాల్సిన హక్కుల కోసం ఉద్యమ పంత చేపట్టాల్సి వస్తుందని మంగ నరసింహులు పేర్కొన్నారు.

## పాఠశాలలకు పుస్తకాల పంపిణీ



**పాపన్నపేట,జూన్,2,మెదక్ టుడే న్యూస్:** పాపన్న పేట మండల పరిధిలోని వివిధ పాఠశాలల కు పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పాపన్నపేట ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి ప్రతాపరెడ్డి, పాపన్నపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ కు అందించి పుస్తకాల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు మండలంలో ఉన్నత ప్రాథమికోన్నత ప్రాథమిక పాఠశాలలో 62 ఉన్నాయని వీటికి ప్రస్తుతం 24 వేల పుస్తకాలను ప్రభుత్వం పంపిణీ చేసిందని మండల విద్యాధికారి వెల్లడించారు. మరో రెండు వేల పుస్తకాలు అందితే మొత్తం విద్యార్థులకు సరిపడి పుస్తకాలు అందినట్లు అవుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వనరుల కేంద్రం సిబ్బంది నవాజ్ రెడ్డి , సత్యనారాయణ రెడ్డి, రాజశేఖర్, ఎగొండ ఉన్నారు.

## ‘మిసెస్ తెలుగు యూఎస్ఏ’గా నిలిచిన గుడివాడ అమ్మాయి

**అమెరికా:**అమెరికాలో తెలుగువారి ప్రతిభ, సంస్కృతి, అందాన్ని చాటిచెప్పే ‘మిస్ అండ్ మిసెస్ తెలుగు యూఎస్ఏ’ పోటీలు ప్రతి ఏటా ఘనంగా జరుగుతాయి. ఈసారి 2025 సంవత్సరానికి గానూ ప్రతిష్టా త్మకమైన ‘మిసెస్ తెలుగు యూఎస్ఏ’ కిరీటాన్ని గుడి వాడకు చెందిన తెలుగు మహిళ మౌనిక అట్లూరి గెలుచుకుంది. ఈ విజయం తెలుగు మహిళల ప్రతిభకు, ఆత్మవిశ్వాసానికి నిదర్శనంగా నిలిచింది.ఈ పోటీలో ఉభయ తెలుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మొత్తం 24 మంది పోటీదారులను మౌనిక అట్లూరి వెనక్కి నెట్టి, ఈ ప్రతిష్టాత్మకమైన కిరీటాన్ని సొంతం చేసుకుంది. డల్లాస్‌లోని ఇర్వింగ్ ఆర్ట్స్ సెంటర్‌లో జరిగిన అంగరంగ వైభవంగా జరిగిన ఫైనల్స్‌లో, మిసెస్ తెలుగు యూఎస్ఏ 2024 విజేత శ్రీయ బోప్పన, మౌనికకు కిరీటాన్ని అలంకరించారు.మౌనిక అట్లూరి కృష్ణా జిల్లా, పామర్రు మండలం, గుడివాడ సమీపంలోని అయినంపూడి గ్రామానికి చెందినవారు. ఆమె ఒక సివిల్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్. హైదరాబాద్‌లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా కూడా పనిచేశారు. 2017లో వివాహం చేసుకున్న తర్వాత ఆమె అమెరికాకు వెళ్లారు. ప్రస్తుతం ఆమె యూఎస్ఏలోని సేల్స్‌ఫోర్స్ సంస్థలో పర్మినెంట్ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. మౌనిక అట్లూరి ఇద్దరు ఆడపిల్లల తల్లి. ఆమె తల్లిదండ్రులు, అట్లూరి కృష్ణ ప్రసాద్, శైలజ గుడివాడలో నివసిస్తున్నారు.‘మిసెస్ తెలుగు యూఎస్ఏ’ పోటీ అనేది ‘మిస్ అండ్ మిసెస్ తెలుగు యూఎస్ఏ’ పేజెంట్ ఒక భాగం. ఇది అమెరికాలోని తెలుగు మహిళల కోసం నిర్వహించే అతి పెద్ద, అత్యంత ప్రతిష్టాత్మకమైన అందాల పోటీ. ఈ పోటీలు పాల్గొనేవారి గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని, తెలుగు మూలాలను కీర్తిస్తాయి. ఈ ఈవెంట్‌లో అవంతికా కుందూరుకు మిస్ తెలుగు యూఎస్ఏ 2025 కిరీటం లభించింది. ఈ పోటీలు తెలుగు భాష, సంస్కృతులకు అమెరికాలో ఒక గుర్తింపును తీసుకొస్తున్నాయి.

## ఛాతీకి బెల్ట్ తో కొడాలి నానీ.. కొత్త పిక్ చూశారా

**ముంబై:**గుండె సంబంధిత సమస్యలతో బాధప డుతూ ముంబైలో సర్జరీ చేయించుకున్న కొడాలి నాని ఇటీవల కేవలం ఒక్క సందర్భంలోనే బయట ప్రపంచానికి కనిపించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... ఆపరేషన్ అనంతరం కోలుకుంటున్న సమయంలో మే 23న హైదరాబాద్ లోని ఓ వివాహ వేడుకలో కనిపించారు. ఈ క్రమంలో.. తాజాగా ఎయిర్ పోర్ట్ లో కనిపించిన పిక్ తెరపైకి వచ్చింది.అవును... మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత కొడాలి నానీ ఇటీవల హార్ట్ సర్జరీ చేయించుకున్న సంగతి తెలిసిందే! మరోపక్క నానీపై లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయి. ఇలా నానీపై అనేక కేసులు నమోదు కావడంతో.. దేశం విడిచి పారిపోతారనే ఊహాగానాల నడుమ లుకౌట్ సర్క్యులర్ జారీ చేశారు. ఆ సమయంలోనే హైదరాబాద్ లోని ఓ వేడుకలో కనిపించారు.ఆ సమయంలో ఆపరేషన్ అనంతరం ఆయన చాలా సన్నగా కనిపించారు.

## ఆకలితో ఉన్న సొంత పౌరులపై హమాస్ కాల్పులు

**అమెరికా :**గాజాలో మానవతా సాయం పంపిణీ కూడా రక్తసిక్తమవుతుంది. ఆహారం కోసం, అత్యవసర సరుకుల కోసం వచ్చిన పాలస్తీ నియన్లపై హమాస్ ఉగ్రవాదులు కాల్పులు జరిపారని చెబుతూ.. దానికి సంబంధించిన ఓ వీడియోను పోస్ట్ చేసింది. ఈ కాల్పుల్లో హమాస్ ఉగ్రవాదులు కనీసం 31 మంది పాలస్తీనీయన్లను బలిగొన్నట్లు పేర్కొంది. ఈ సందర్భంగా పలు కీలక విషయాలు వెల్లడించింది.అవును... దక్షిణ గాజాలోని రఫాలో మానవతా సాయం పొందడానికి గుమిగూడిన ఆకలితో ఉన్న పౌరులపై హమాస్ ఉగ్రమూకలు కాల్పులు జరిపారని ఇజ్రాయెల్ ఆరోపించింది. ఈ దాడుల్లో కనీసం 31 మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోగా.. డజన్ల కొద్దీ ప్రజలు గాయపడ్డారని వెల్లడించింది. ఈ ఘటనలో ఐడీఎఫ్ ప్రమేయం ఏమాత్రం లేదని ఇజ్రాయెల్ స్పష్టం చేసింది.ఈ నేపథ్యంలో పౌరులపై హమాస్ కాల్పులు జరుపుతున్నట్లు చూపించే డ్రోన్ వీడియో ఫుటేజిని ఇజ్రాయెల్ రక్షణ దళాలు (ఐడీఎఫ్) విడుదల చేశాయి.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095-9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..